ప్పి ది.

"ఒక్కసారి ఉంటారేమోనని" నసిగింది.

ఈసారి విస్తుపోవడం ఆయన వంతైంది. ఓసారి నాలుగుపక్కలా కలయజూసి ఏదో అర్థమైనట్టు నవ్వి "నేనట్లాంటివాణ్ణి కాదమ్మా" అన్నాడు మృదువుగా.

అవమానంతో, సిగ్గుతో ఒళ్లు చచ్చిపో యింది నాగమణికి.

కొన్నిక్షణాల భయంకర మౌనం తర్వాత గొంతు పెకిల్చుకుంది.

"మీరట్లాంటివారని కాదు... మూడ్రోజు ల్నించీ... పస్తుల్ని భరించలేక...." ఆతర్వాత మాట రాలేదు.

ఆయన ఓ నిముషంపాటు అలానే నిల్చుండి పోయి తేరుకున్నాక జేబులోంచి ఒక ఐదు రూపాయల నోటు తీసిస్తూ - "ఉంచమ్మా" అన్నాడు.

పూర్తిగా వచ్చిపోయింది నాగమణి.

"మీరు... మీరు..."

"ఫర్లేదమ్మా! నీ తం డివంటివాణ్ణి. నాకీ ఊరు కొత్త. ఏదో కోర్టుపనిమీద వొచ్చేను. ఈ సందిటువంటిదని తెలిస్తే వొచ్చేవాణ్ణి కాదు. ఏదో ధ్యాసలోపడి పోతున్నవాణ్ణి పిల్చేసరికి ఏమిటో అనుకునొచ్చేను. నువ్వేం బాధపడకు. నాకలాంటి అలవాట్లు లేవు... ఇదుంచుకో"

మొదటిరోజు గదిలోకి నెట్టబడ్డప్పుడుకూడా అంత అవమానపళ్ళేదు.

దౌర్జన్యాన్నే కాదు, సౌజన్యాన్ని భరించడంకూడా ఎంత కష్టమో తొలిసారి అర్థమైంది నాగమణికి. ఆయన జాలీ, వాత్సల్యమూ భరించరానివిగా వున్నాయి.

ఆయన కంటపడకుండా కాళ్ళ కింది నేల పగిలి అధఃపాతాళానికి జారిపోతే ఎంత బాగుండు అనిపిస్తోంది.

"తీసుకోమ్మా"

"అమ్మ" మళ్ళీ అదే మాట.

తన నికృష్టపు బతుకును నిలువునా దహించేస్తోన్నట్టనిపిస్తోంది ఆ మాట వింటుంటే.

అదేక్షణాన రోజూ తన గుడిసె ముందుకొచ్చి అడుక్కునే ముసిల్ది మనస్సులో మెదిలింది.

అవును. ఒళ్ళమ్ముకుంటున్నా యింకా ఒకళ్ళకి పెట్టగల స్థితిలోనే వుంది తను. ఆ స్థాయి నుంచి తను దిగజారలేదు.

ప్రాణం పోయినా సరే.

వొణుకుతున్న కంఠంతో చేతులెత్తి ఆయనకు నమస్కరించి. "వెళ్ళండి బాబూ! వెళ్ళండి. ఈ పాపిష్టి దాన్ని క్షమించి వెళ్ళిపోండింక. మీ దయచాలు నాకు. మీడబ్బొద్దు. అది పుచ్చుకునే అర్హత నాకు లేదు. నేనింతవరకూ మానాన్నే అమ్ముకున్నాను. అభిమానాన్ని కాదు. మీ డబ్బు మీ దగ్గిరే వుంచుకుని కనీస దాన్నైనా నాకు మిగల్నివ్వండి. వెళ్ళండి బాబూ యీ రొచ్చు గుంటలోంచి త్వరగా వెళ్ళిపోండి" అన్నది రెండు చేతుల్లోనూ మొహం దాచుకుని.

నాగమణిలో అంతకు మించి మరేమీ చలనం లేక పోయేసరికి ఒక నిముషం సేపు చూసి "వొస్తానమ్మా" అన్చెప్పి వెళ్ళి పోయేడాయన.

ఆడదై పుట్టి, కడుపు కోసం మానాన్ని అమ్ముకోడానికి సిద్ధపడ్డా, అభిమానం వొదులుకుని అమ్ముకునే స్థాయి నుండి అడుక్కునే స్థాయికి దిగజారి అవమానం పాలుకాలేని నాగమణి ఆయన వెళ్ళిపోగానే నిలబడ్డానిక్కూడా ఓపిక లేక నేల మీద కూలబడి గుండె పగిలేలా కరువు తీరేలా భోరుమనేడవసాగింది. *



# రివెంజ్



కొనకంచి లక్ష్మీనరసింహారావు

ఆ పల్లెటూరు తారురోడ్డుకి పదిమైళ్ళ దూరంలో ఉం . పల్లెకు బాటసారుల్ని చరవేసే కాలిబాట మాత్రం ఏడుమైళ్లుండొచ్చు. ఆ కాలిబాట కిరుప్రక్కల నున్న చెట్లు దేశంలో ధరల్లా ఆకాశాన్ని చుంబిస్తుంటాయి. ఆ చెట్ల మధ్య ఎప్పుడో — ఔరంగజేబు

కాలంలో కట్టబడిన మహిమ ఎన్ని కల్లో ధగా వత్తునైనా మిల్లు కోలేని అభ్యర్థిలా ఉంటుంది.

బీదోళ్ళ నోళ్ళు కొట్టి ధనవంతులై మిద్దె కట్టుకున్నట్లు, ఓ డొంక ఆ కలికిటను లన క్లోకి కలుపుకొని "దొరోరి డొంక" అని పిలవబడతూ వుంటుంది. చట్టం అనే ముళ్ళకంచెలో నేరసులు తప్పించుకొనే దకు మార్గాలున్నట్లు, దొరోరి చేను చుట్టూ ఉన్న కంచెలో మనుషులు పట్టేట్లు కన్నాలు టాయి. ఆ కన్నాలగుండా దొరోరి మనుషులు తప్ప ఉన్నతె కన్నా వెళ్ళే, సరిగ్గా తిరిగొస్తారనే నమ్మకమైతే లేదు. దొరోరి చేను కంచె కాట్టి ఎవ్వరూ దాని పై చెయ్యి వెయ్యలేకపోవటంతో మండిపోతున్న నాచులు పెరిగి, ఎర్రని హారతి పళ్ళెంలో డబ్బు వెయ్యకపోతే అమ్మవారు కళగోపు రంతో మొట్టినట్లు ఎత్తుగా ఉన్న బాసాలు కలలుపెడుతూ "నేను దొరోరి కంచెను" అని ఆ ఊళ్ళో దొరోళ్ళ ఆధిక్యతను, ఆ దేశంలో ఉన్న తనలాంటివాళ్ళ ఆధిపత్యాన్ని చాటుతుంటుంది. "అతీయ ళ్ళ కీ చెలపోటీ" అని ఓ పోటీ పెడితే ఈ కంచెకు ఫస్టు ప్రైజ్ మాత్రం ఖాయం! దొరోరి అధికారం వేళ్ళూనుకొని పోయిన ఆ ఊళ్ళో ఓ సాయంకాలం....!

దొరోరి అధికారం పొలిమేరల దగ్గరున్న చిత్తశాన దాక నగ్నంగా నరికేసే ఆ ఊళ్ళో ఓ సాయంకాలం... పశ్చిమాన అస్తమిస్తున్న సూర్యుడు కసాయివాడు కత్తికి తల తెగి, నెత్తురు కారుతున్న మేక మొండెంలా వున్నాడు. కాలపురుషుడు సూర్యుని పాలిట కసాయివాడయ్యాడు. ఉరిశిక్ష పడేవాని కళ్ళపై ముసుగేసినట్లు ఆకాశానికి నల్లని చీకట్లు ముసుగేసున్నాయి. సూర్యుణ్ణి నట్టుకొని చిదిపితే, నెత్తురు కారినట్లు ఆకాశమంతా ఎర్రని ఎరుపు రంగైంది.

ఆ మసక చీకట్లో కీచకుని మందలా వున్న దొరోరి కంది చేలో రెండు ఆకారాలు పెనుగులాడుతున్నాయి.

"ఛీ!...దొంగ సచ్చినోడ! ఇంపకా నన్ను బీట్ల గడ్డికోసుకోనీయండి! ఒదులు సన్నాసులు! నీకు దణ్ణం పెడ్తా.. ఒదులు!" అని దీనంగా ఏడుస్తుంది. ఓ ఆడ గొంతు. ఓ గద్ద గోళ్ళలో చిక్కుకున్న కోడిపిల్ల అరిచే అరుపులా దీనంగా ఉంది ఆ ఏడుపు. బహుశా పులి నోట్లో పడ్డ మేక — కోలీసోళ్ళ చేతుల్లో పడ్డ నిస్సహాయుడు కూడా అలా ఏడవ లేకుంటా!...

"ఏహెయ్!... ఓ-ఛ సిన్ని గొంతు!..." తొందరలో ఊపుకుంటుండి దులుపుకొనుచున్న జీతగాళ్ళ గొంతులు విని పెద్దిరెడ్డి ఆ ఆడ నోటి మీద బలంగా చెయ్యి నొక్కాడు.

"నాగిగా?.... నువ్వు గొడ్లనింటికి తోలు కెళ్ళు — బువ్వ తినొచ్చి సెనగ కదులు లాగవ కాపలా ఉండుకో!... నేను దొరోరు సున్నోళ్ళ చెంబుమటికి చేల ఉంటా సం!" అన్నాడు. జీతగాడు నాలుకి చెప్పు తొక్కలేనట్లుంది. చేలోకి అడుగు వేసాడు పెద్దిరెడ్డిగారి పెద జీతగాడు ఓబులు.

నాలుగు క దిబెటు సిలువు ఇరికే మున్నుకలిసోయి పెద్దిరెడ్డిగారి చీకటి పెనుగులాటలో! ఏ డ్చిన ఆకాశం నిన్నటి బిందువుల్లా నక్షత్రాలు మెరుస్తాయి. చీకట్లో ఆ ఆడ ఆకారం ప్రతిఘటించలేక పెద్దిరెడ్డి గారి పెద్దరికానికి బలైపోయింది.

నాకు తెలుసు కూడమ్మగమేదైనా. కడుపునిండా తిండిఉంటే ఏ జీవికి హాని చెయ్యదని. కాని మనిషికి కడుపునిండా తిండి వుంటే చాలు బుద్ధి ఏవేవో చీకటి హాల్లోకి తొంగిచూస్తుంది ఆ పొడుగుడికి కొన్ని పాపపు డబ్బు మదం - అధికారం తోడైతే ఇక. ఎన్నెన్నో అమాయకపు జీవులు ఈ మృగాల తుచ్ఛ వాంఛలకు బలైపోతాయి. మరికొన్ని ప్రాణులు నియంతమృగాల విలాస స్వైరవిహారానికి మెట్లు అవుతాయి.

డబ్బు మదపు పెద్దరికపు పాము కోట్లో పేదరికపు బడుగు కప్ప బలైపోయింది.

పెద్దిరెడ్డి లేచి బట్టలు దులుపుకుంటూ "భయపడకు....! ఎవ్వరితో సెప్పను ఇటికాడ రెండు పూట్ల జొన్నకూడెట్టింది ? మన ఇటికాడికొచ్చి రెండు బస్తాల జొన్నలు కొంటపో! ఆ... ! ఓసిగా దొస్తున్నట్టు ... తొందర గెళ్ళు ..!" అన్నాడు.

"అన్నన్నాయం సేసి ఒడ్లిత్తావు... ? నువ్వు నాకిసన్న ఒడ్లతోడే నీ దావల తి పెట్టి పోతే నా పేరు నాగమ్మ కాదు" అని అంగారంగా లేచింది ఆ ఆడది.

"సిచ్చముండ....! నువ్వేం చెయ్యగలవు ..? నన్ను నువ్వేం చెయ్యలేవు? చెప్పుకుంది తేను గా నువ్వేం చెయ్యలేవు...!" సిగరెట్ వెలిగించాడు.

ఓబులుని పిల్లికళ్ళ-పాము చెవులు. వాడికి సిగరెట్ వెలిగించటం దూరంనించి కనబడింది. చీలగా రెడ్డి గొంతు వినబడింది. అక్కడేదో చాటుగ గోతులు జరిగింది...... అయినా రెడ్డి నోట్లో సిగరెట్ కదుపుగదాలా వెలగటం ఆయనగారి బాగోతానికి మంగళచిహ్నం అని తనకి తెలుసుకనుక గబగబా అటువేపు అడుగు వేశాడు.


నాలుగడుగుల్లో రెడ్డిగారిని చేరుకున్నాడు. ఆ ప్రదేశమంతా చెట్లు విరిగి, గడ్డి అంతా నలిగి జరిగిన అమానుషానికి సహజంగా శ్మశానంలా ఉంది "దొంగోరూ....? మీరిక ఉన్నరా..." మీకోసం నేను చేనంతా గాలిస్తుంటె!" అన్నాడు ఖంగారు మీది మల్లుగ ఉరను నేరుకానించి వినయంగా అప్పటికి ఆ ఆడ ఆకారం నాలుగు గజాల దూరం వెళ్ళి సొంగపడుతుల కాళ్ళ కష్టం పడడంతో దబ్బునకింద పడ్డది

"ఎవరది....?" ఓబులు కేక

"........"

రెడ్డి "మునుపడిసే...! ఇప్పుడే పోతూంది. ఏం సూసుకుంటావా....?" అన్నాడు.

"మాకెందుకు దొరా....! గొప్పింటోళ్ళు మీగ్గావాలమా ఒడుకుపెట్టా తెల్లారే చాలు " ఓబులు మాటలు విని పెద్దిరెడ్డి గర్వంగా మీసాలు మెలిబెట్టాడు.



దొర ముఖంమీద కదలాడిన అక్రందాని భావాన్ని ఓబులు గమనించకుండా చీకటి మింగివేసింది. వెలుగులో దాన్ని గమనించినా అర్థం చేసుకోలేడు ఓబులు. ఇద్దరూ బావి గట్టువేపు కదిలారు.

పెద్దిరెడ్డి ఉస్సురంటూ భారంగా బావిగట్టు మీద కూర్చొని "ఏందిరా... ఓబిగా....! పెద్దల్లుడిగార్కి కడుపుల్నొప్పిలేస్తే ఆస్పిటల్లో ఏస్నారంట. పొద్దుగాల కబురొచ్చింది అమ్మాయిగారు ఒకటే ఏడుపట....! శెనగ మొత్తం చేల ఉంది. నాకేమో పోడమంటే తీరిక లేదాయె.. ! అన్నాడు చుక్కల వెల్తుర్లో విచారంగా మొఖం పెట్టి.

తన ఇంటి విషయాలు ఎవ్వరితో చెప్పని, తన ఇంటి విషయాల్లో ఎవరు జోక్యం కలిగించుకున్నా సహించవటువంటి పెద్దిరెడ్డి తనకు తానై ఇంటి విషయాలన్నీ ఓబులుకు చెప్పేటప్పటికి "తనంటే ఎంత పేమ... ఎంత ఇదిగా సూసుకుంటాడు? అనుకున్నాడు ఓబులు. వాడి మనసు హిమాలయాలంత ఎత్తుకు ఎదిగిపోయింది. దొరకోసం ఎంత త్యాగానికైనా, ఎంతటి కష్టమైన పనికైనా ఎనక్కు దిరగ్గూడదనుకున్నాడు. రెడ్డి సీ గుండెను తీసి గోడకు పెట్టి మేకులు కొట్టమన్నా సిద్ధపడేట్లున్నాడు ఓబులు.

"మీరేమి అనుకోకుండా ఉంటనంటె నేనొక్క మాట జెప్త ఇంటరా?" మెల్లగా అడిగాడు ఓబులు.

"ఏంటది....?"

మీకోసం మీ పెజ్జీతగాడు ప్రాణమడ్డేస్తడు పంటగురించి మీరెట్టి దిగులు పెట్టుకోమాకండి. మొత్తం ఇంటికి దోలించే బాధ్యత నాది. తమరు మటికి ఎల్లి అల్లుడుగోర్ని సూసి రండి....! అన్నాడు. వాడి మాటల్లో పట్టుదల ఉట్టిపడ్తున్నది.

"సర్లే...! రేప్పొద్దుగాల అల్లుడుగారికాడి కెళతా....! నడిజాం కావొచ్చింది! ఇంటికి పోదాం! నాగ్గాడు చేల బండుకుంటడు! నువ్వు మా ఇంట్ల పండుకో!" అని లేచాడు. రెడ్డి మాటల్లో భయం-పిరికితనం ప్రస్ఫుటమౌతోంది. అదంతా అల్లుడు జబ్బుతో ఉండటం వల్ల అనుకోసాగాడు ఓబులు.

చేలోంచి డొంకకెక్కారు ఇద్దరూ! దారి వెంట ఎప్పుడూ నియంత్రణలో నడిచే రెడ్డి అడుగులు ఎందుకో తడబడసాగాయి. వాళ్ళిద్దరికి దారి మసకమసకగా కనబడుతూ....యవ్వనంలోనే మొగుడు చచ్చిన విధవలా ఉంది. ఆమె అందాన్ని సంస్కరించే ధైర్యం లేక చూపులతోనే ఆస్వాదించే కుర్రకారులా నక్షత్రాలు మెరవసాగాయి.

ఊళ్లోకొచ్చారు. రెడ్డికి నాలుగు అడుగుల వెనగ్గా అంగరక్షకునిలా కుడిచేత్తో కర్రబట్టుకొని నడవసాగాడు ఓబులు

నాగులు ఎదురుగుండా పరిగెత్తుకుంటూ వచ్చి, వీళ్ళిద్దరినీ చూడగానే ఆగి వగరుస్తూ "దొరా...!" అన్నాడు.

"ఏమైందిరా...?" రెడ్డి-ఓబులు ఒకేసారి ఆత్రంగా అడిగారు.

ఓబులు పెళ్ళాం నాగమ్మ ఇంట్లో ఉరేసుకచచ్చింది. జనం ఇంటిముందు ఇరగబడి తలుపు కంతల్లకుంచ సూత్తన్నరు. ఓబులొచ్చిందాక తలుపు తియ్యొద్దని సెప్పొచ్చిన!" అన్నాడు.


ఓబులుకు కళ్ళు తిరిగాయి. ఒచ్చే ఏడ్పు నాపుకుంటూ కర్ర ఆసరా తీసుకొని కూలబడ్డాడు.

దూరంగా శ్మశానంలో ఏదో నక్క అరిచింది. "జనమంతా ఏమనుకొంటున్నారు...?" ఆత్రంగా నాగుల్ని అడిగాడు పెద్దిరెడ్డి.

"పొద్దు గుంకిందాక మంచిగానే వున్న దానికి పొయ్యేకాలమే మొచ్చింది....?అయినా పిల్లల కోసమని ముత్తాలమ్మకాణ్ణించి, జానపాటి సైదులు వరకు మొక్కుకున్నా ఒక్క గొడ్డైనా లేదాయె! ఇసిగి యేసారి ఉరేసుకుందనుకుంటున్నారండి ...!








పెద్దిరెడ్డి మొఖం పెనుతుఫాను తర్వాత సముద్రంలా ప్రశాంతమైంది. కాని తన మొఖం మీద నర్తించే ఆందోళన ఛాయల్ని మాత్రం పూర్తిగా తొలగించలేక పోయాడు.

కూచోని కుళ్ళుతున్న ఓబుల్ని "పోయినోళ్ళ కోసం ఎడ సత్తూకుంటే తిరిగొస్తారా ఏంది ...? బాధపత్త ఎందుగ్గూకుంటావు? అంతగాకపోతే ఎల్లుండి ఈపాటికి ఇంకో పెళ్ళి చేసుకుందువు గాని ... లే ... లే ...! అని వాడికి చెయ్యి ఆసరాయిచ్చి, లేపి నడిపించాడు.

పెళ్ళాం చావన్నా ఓబుల్ని ఆశ్చర్య పరచలేదుకాని, దొరచెయ్యి ఆసరా ఇచ్చి ద్వారెంట నడిపించటం ఆశ్చర్యపరిచింది కాని ఆ ఆశ్చర్యం ఎక్కువసేపు నిలవుండ లేదు.

ఇంటి ముందు పోగయిన జనం వీళ్ళను చూసి దారి యిచ్చారు. జరిగింది సహజమైన చావుకాదు కాబట్టి అంతా ఆసక్తిగా చూస్తున్నారు.

అక్కడ పోగయిన జనంలో నూటికి డెభై మంది ఎప్పుడో ఒకప్పుడు చద్దామనుకున్న వాళ్ళే ...! వాళ్ళ తాలూకు మనుషులిలా అర్థాంతరపు చావు చచ్చినోళ్ళు లేకపోలేదు.... ఒక మనిషి ఆకలి వల్లనో, పరిస్థితులవల్లనో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే ఎవరూ ఆ వ్యక్తిని పలకరించరు. కనీసం కన్నెత్తైనా చూడరు. ఆ మనిషి పోయాక జనమంతా గుమిగూడతారు. సానుభూతి వాక్యాలు పలుకుతుంటారు. మనుషుల్లో మానవత్వం హరించుకపోతోందా ...?

నైతిక విలువలు దిగజారుతున్నాయా...?"

పోలీస్ పటేల్ కామయ్య ఓబుల్ని పెద్దిరెడ్డి వద్దన్నా వినిపించుకోకుండా "ఇది అర్థాంతరపు చావు. అందునా ఉరేసుక

వచ్చింది. నేను రిపోర్టియ్యకపోతే ఈళ్ళంతా తప్పుక్కయ్యారని నా పీకకు పట్టుకుంటది!" అని పోలీస్ రిపోర్టిచ్చా .

సమాజంలో పెరిగిన అవినీతికి సామాన్యుడు బలైనట్టు నీలి ఆకాశం అక్కడక్కడా మేఘాలకు బలైపోయింది. ఈ అస్తవ్యస్త వ్యవస్థలో ఎండుటాకుల్లా ఆర్థికంగా బతుకుతున్న కుటుంబీకుల జీవితాల్లా అక్కడక్కడా నక్షత్రాలు మెరిసీ మెరవలేక మూల్గుతున్నాయి. కాలచక్రం ఆగిపోలేదు. కాలపురుషుడు ఉరి తీయబడలేదు.

సగటు మనిషి జీవితం నరక ప్రాయం కావటానికి, దేశంలో అవినీతి నగ్నంగా నృత్యం చెయ్యటానికి "మీమెంతమాత్రం బాధ్యులం కాము" అనే ప్రతినిధి వేశంల్లా... జరిగిన అన్యాయాలకు, అక్రమాలకు నాకేం సంబంధం లేనట్లు తూర్పు దిక్కున సూర్యుడుదయించాడు.

ఎనిమిది గంటలకు ఓబులు ఇంటి ముందు పోలీస్ జీపు వొచ్చి ఆగింది. జీపులోంచి హడావిడిగా ఎర్రటోపీల కానిస్టేబుల్స్ దిగారు. ఆయన కాలు నేల ఆనటమే తడవుగా నలుగురు కానిస్టేబుల్స్ గబగబా దిగి నిలబడ్డారు. జీపు దిగిన పోలీసు ఇన్స్పెక్టర్ హుందాగా టోపీ సవరించుకుంటూ చుట్టూ కలయ చూశాడు. ఆయన చేతిలో నల్లగా నిగనిగ మెరుస్తున్న నల్లని లాఠీ. 'ఈ అసమానత మామూలే అసలు జీవితమంటే కొన్ని సమిష్టి పోరాటం ఆరాటం మాత్రమే ! చివరకంతా శూన్యం ..! అంతా మిథ్య!' అనే వేదాంతిలా ఉంది. పోలీసులను చూడగానే, పోగైన జనమంతా బిత్తర మీద వెంట్రుకల్లా పక్కకు జరిగారు.

పోలీస్ పటేల్ రామయ్య "ఇక్కడుంది శవం, పీనుగ..!" అంటూ ఇన్స్పెక్టర్కి దారి చూపాడు.

ఇన్స్పెక్టర్ మామూలుగా... బిస్తరంగా (పల్లెటూరు వాలకమేమో!) శవం వంక ఓ చూపు పారేసి, కానిస్టేబుల్స్ని శవాన్ని కిందకు దించమన్నాడు. శవం ఒళ్ళు బయటికొచ్చి నాలుక బయటకు వచ్చి, చూడటానికి అసహ్యంగా భయంకరంగా ఉంది ! కొన్ని రోజుల క్రితం అంతులేని అనుభూతి పొందించిన నాగమ్మను అలా భయంకరంగా చూసేటప్పటికి పెద్దిరెడ్డి ముక్కు మూసుకున్నాడు. ఆకృతమైన ఆ శవం తో లేచిన క్షణాలు గుర్తొస్తున్నట్టు, అది అంతా నా చుట్టుముడుతున్నట్టు ఫీలై తలొంచుకున్నాడు. కాని తనలోని తొట్రుపాటును ఇతరులు గమనించకుండా జాగ్రత్త పడ్డాడు.

ఇన్స్పెక్టర్ ఓబుల్ని దగ్గరకు పిలిచి "చూడు ఓబిగా ..! నీకు శత్రువులెవరైనా ఉన్నారా ..?" అడిగాడు. శత్రువులు అన్న దానికర్థం కాక ఓబులు మొఖం క్వొశ్చన్ మార్కులా పెట్టాడు.

"శత్రువులంటే .....?"

"అదేరా ..! నీకు పగోళ్ళెవరైనా ఉన్నారా ?" అడిగాడు ఇన్స్పెక్టర్.

"అయ్యో పగోళ్ళెవరు లేరు నాకు దొరా.. వాడి పనేదో వాడు చూసుకుంటాడే కాని ఇంకొకళ్ళ గొడవ పట్టించుకోడు. మొద్దు వెధవ..!" ఇన్స్పెక్టర్ అననే అన్నట్లు ఓబులు ప్రశ్నకు దొరే సమాధానమిచ్చాడు!

ఇది విని ఇన్స్పెక్టర్ "నేను అడిగేది నిన్ను కాదు ఓబుల్ని" అని దొరతో అని "హూ.. హూ ..!" అన్నాడు జీపులోకి తొంగిచూస్తూ.

"నీకు నీ పెళ్ళానికేమైనా పోట్లాటలున్నాయా ?"


"లేవు..!" ఈ సారి ఓబులు సమాధానమిచ్చాడు.

"నీ పెళ్ళానికెవరైనా అలాంటి యింటి వాళ్ళున్నారా ..."

"అదేరా ..! మిండగాళ్ళెవరైనా..?" ఇన్స్పెక్టర్ పదానికి అర్థం చెప్పాడు దొర.








ఓబులుని పెళ్లాం చచ్చిందానికన్నా యీ ప్రశ్నే ఎక్కువ బాధపెట్టింది. నాకు తెలిసినంతమటుకలాంటిదేమీలేదు ...! సమాధానమిచ్చాడు.

"అయినా అటువంటిది నీకు తెలిసేట్టు జరగడానికిదేమన్నా ద్రౌపదా ..?" వీధి భాగవతుల ద్వారా పురాణం పుచ్చుకున్న, ద్రౌపదికి ఐదుగురు భర్తలని తెలుసుకున్న కొద్ది పాటి పాండిత్యాన్ని వెల్లడిస్తూ కామయ్య పటేల్ నవ్వాడు.

"శవం కొంగులో యీ కాగితం ముడేసుంది సార్ . !" కానిస్టేబుల్ నలిగిన కాగితాన్నొకదాన్ని తీసుకొచ్చి ఇన్స్పెక్టర్ చేతిలో పెట్టాడు.

కాగితం మీద తాటికాయంత అక్షరాలతో గజిబిజిగా ఏదోరాసి వుంది. ఇన్స్పెక్టర్ మెల్లిగా ఆ కాగితంలోని అక్షరాలను అర్థం చేసుకుంటూ పైకే చదవసాగాడు

వింటున్న ఓబులు మొఖంలో రంగులు మారుతున్నాయి. పెద్దిరెడ్డి మొఖం కళ తప్పింది. పటేల్ ఆశ్చర్యపోయాడు. ఇన్స్పెక్టర్ మొఖం ఎర్రకు తిరిగింది.

"అదంతా అబద్ధం ..! సందకాడంచి అర్ధరాత్రి దాకా దొరగారు - నేను మాట్లాడుకుంటు బావిగట్టుమీద కూకున్నాం!" అరిచాడు ఓబులు.

ఆశ్చర్యపోవటం యీ సారి ఇన్స్పెక్టర్ వంతైంది " నువ్వు చెప్పింది నిజమేనా—?"

"అవునండి ! సందకాడ్నించి దొరగారు ... నేనూ ఒకకాడ్నే కూచోని మాట్లాడుకున్నం !"

పెద్దిరెడ్డి చూపులు—ఇన్స్పెక్టర్ చూపులు కలుసుకున్నాయి. కానిస్టేబుల్స్ ముఖాలు వెలిగాయి.

దొర సిగరెట్ వెలిగించాడు —

శవం బూడిదైంది !!!

పోలీసోళ్ళ జేబులు భారంగా మూల్గాయి. సీసాలు తెగాయి, గ్లాసులు పగిలాయి. దొర ఇల్లు పటేలు ఇల్లు ఆ రాత్రంతా కోలాహలంగా

ఉన్నై !

జీపు జడిలించి.

ఓబులు గడిసె మీద దిష్టి తగల కుండా వుంచిన కుండ మాత్రం మెరిసింది ఆ చీకట్లో!

ం ం ం

పెళ్ళాంబ్బావుతో కన్నీటి మొగ్గలైన ఓబులు కళ్ళు ... జీవిత పోరాటంలో కన్నీటి పూలు అయ్యాయి.

దాదాపు జనమంతా యీ సంఘటన గురించి మర్చిపోయారు. ఓబులు మామూలు గానే పనికి వెళ్తున్నాడు. ఓబులుపై దొర కెక్కడ లేని నమ్మకం పెరిగింది. ఎంతో ఆద రంగా చూడసాగాడు.

వరి నూర్పిళ్ల జోరుగా సాగుతున్నాయి. రాత్రి తొమ్మిది గంటలు కావచ్చింది. దొరకు అన్నం తీసుకొని బయల్దేరాడు ఓబులు. జేబు తడుముకున్నాడు. పదిరోజుల కితం వాడు పట్నం వెళ్లినప్పుడు తెచ్చిన పొట్లాం గట్టిగా తగిలింది.

అమావాస్య రోజులు. చుట్టూ కారుచీకటి. కీచురాళ్ళు రొద పెడ్తున్నాయి. ఎక్కడో గద్ద గూబ వికృతంగా అరిచింది. కోసిన వరిపొలాల గట్ల కష్టంపడి నడుస్తున్న ఓబులు ఆగి చుట్టూ పరికించాడు-చీకటి.

కారియర్ విప్పి-పొట్లాం చించి అందులో ఉన్న మందంతా అన్నంలో కలిపి, కారియర్ బిగించి నడక సాగించాడు.

దొర అప్పటికి బాగా ఆకలిగొని ఉంత టంతో గబగబా అన్నం తిని సిగరెట్ వెలిగిం చాడు. ఓబులు ఖాళీ కారియర్ తీసుకెళ్ళి శుభ్రంగా కడుక్కొనొచ్చేటప్పటికి దొర కింద పడి కొట్టుకుంటున్నాడు. నోటి నుంచి దొబ్బలు దొబ్బలుగా నురుగు.

ఓబులు కారియర్‌ని పారేసి, ఓ తుమ్మ ముల్లు తీసుకొచ్చి దొర కాలి పిక్కకి కొద్దిగా రక్తమొచ్చేలా రెండుచోట్ల గీరాడు. పక్క నున్న పగ్గం తీసి గీసిన కాలుకు బిగుతుగా కట్టి, చుట్టూ పొలాల్లో ఉన్న జీతగాళ్ళని "దొరగోర్ని పాము కరిసింది...తొందరగా రండహో" అని కేకలేసాడు. వాళ్ళంతా పరు గెత్తుకొచ్చారు.

దొర కొట్టుకుంటూనే ఉన్నాడు!

అంతా దొరను మోసుకొచ్చి ఇంటిముందు వసారాలో పడుకోబెట్టారు. దొరసాని "ఏం జరిగింది?" ఏడుస్తూ అడిగింది. జీతగాళ్ళు ఓబులువంక చూశారు.

"దొరగారు నేన్దీసుకెళ్ళిన బువ్వ తిన్నా రండి. దొరగారు తిన్నాక నేను క్యారేజి తీసుకెళ్ళి బాయిల కడుక్కొచ్చేటప్పటికి కింద పడి కొట్టుకుంటున్నారు, కొద్దిగ తెప్పరిల్లి, కాలుమడుపుకెళ్ళి పామును దొక్కేటప్పటికి పాము కరిసిందని కాలు సూపెట్టిండు గంతల్నె ఒంపొచ్చి మల్ల కిందపడి కొట్టుకుం టుంటె ఇసం ఎక్కకుంత కాలికి పగ్గం కట్టి ఈళ్ళని బిల్చి మోసుకొచ్చిన. అంతా లాంతర పెట్టి కాలివేపు చూసారు పాము కాటుకొట్టొచ్చి నట్లు కనబడింది. ఊరు ఊరంతా దొర ఇంటి ముందు కొచ్చింది. ఇది తెలిసి కామయ్య పటేల్ పరుగెత్తుకుంటూ ఒచ్చాడు. ఒచ్చిన వెంటనే పక్కఊళ్ళో ఉన్న పాముమంత్రగాడి కోసం జీతగాళ్ళని తరిమాడు

దొర పొర్లుతూనే వున్నాడు - నురగలు కక్కుతూనే వున్నాడు

పక్క ఊళ్ళో వున్న పేరు మోసిన పాము మంత్ర గాడు రంగ నాయకులుకు కబురం దిన వెంటనే ఆఘ మేఘాల మీద వచ్చాడు. పాము కరిచింది మామూలు మనిషికి కాదు. దొరగారు!


రంగనాయకులు వేప దుంపలు పట్టుకొని విషం దిగుడికి మంత్రం మీద మంత్రం వేస్తున్నాడు.

దొర పొర్లుతూ .... నురగలు కక్కుతూనే వున్నాడు.

అందరి మొఖాల్లోనూ ఆత్రుత ... !








రంగనాయకులు మొఖం నిండా స్వేదం ... !

దొర నోటి వెంట రక్తం .., !!

"నా జీవితంలో యింత పెద్ద ఒంపు సూళ్ళేదు". రంగనాయకులు చివరి మంత్రం పెడ్తూ అన్నాడు.

మంత్రం పూర్తవకుండానే దొర నోరు తెరచినట్టే వుండిపోయింది. తూర్పున ... తెల తెల వారుతుండగా ఆ ఇంట్లో శోకాలు మొద లయ్యాయి.

మధ్యాహ్నం వరల్లా దొర బలగమంతా అంత్యక్రియలకు హాజరయ్యారు. పటేల్ ఆధ్వర్యంలో దొర శవం వల్లకాటికి జేరింది. పాడెను స్వయంగా ఒక పక్క మోశాడు ఓబులు.

చిన్న దినం - పెద్ద దినం అయిపోయింది ఆ పదిహేను రోజులు ఇంట్లో వారికి తలలో నాలికలా మెలిగాడు. అటువంటి జీతగాడు తమకు లేనందుకు విచారపడ్డారు ఒచ్చినాళ్లంతా కామయ్య పటేలుతో సహా!

కొత్త అందాలు సంతరించుకుంటున్న ఆ పల్లెటూరిపై ఉషోదయం నిండుగా కనిపిం చింది. ఆ ఉషోదయాన ఉదయార్కుని కెదు రుగా మరో ప్రస్థానపు దూతలా నడవసాగాడు ఓబులు. ఓబులు కళ్ళు సూర్యుని ఎర్రని కిర ణాలను ప్రతిఫలిస్తూ మాంసపు ముద్దల్లా మెరవసాగాయి.

అతని మనస్సులో ఆరోజు కందిచేలో జరిగిన సంఘటనతోపాటు-ఇనస్పెక్టర్ చది విన ఉత్తరం గుర్తుకొచ్చింది. "సందేళ కంది చేల దొర నన్నన్యాయం సేసిండు. బలొం తంగ సెరిసిండు. పానమిచ్చే మావ నాదిని ఎల్లిపోతున్న! నా మావ మొగోడైతే దొరను పూడ్చిపెట్టాలె! గదే నా కడపటి కోర్క!" ✱